జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 28: పెద్దఅంబర్‌పేటకు చెందిన ప్రనూష వరుసగా మూడోసారి జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. ఇంటర్ చదువుతున్న ప్రనూష నిజామాబాద్‌లో జరిగిన 42వ జూనియర్స్ ఖోఖో పోటీల్లో సత్తాచాటింది. చెట్టీసాగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రనూషను రాజశ్రీ విద్యామందిర్ పాఠశాల ప్రతినిధులు జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాశ్, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, ముత్యాల మహేందర్, కోచ్ నీలేశ్ అభినందించారు. శివాజీ స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులు రేణుక, స్రవంతి తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు.

లోక్ అదాలత్‌లో 105 కేసులు పరిష్కారం

కేసులు పరిష్కరిస్తున్న రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 28: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని, మరోసారి ఇలాంటి కేసులు కాకుండా చూసుకోవాలని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో 105 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సైదులు, ఎస్ఐ విఠల్ రెడ్డి, కోర్టు, పోలీసులు సిబ్బంది మల్లేశ్, కవిత, శ్రీను పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST OF LINK DOCUMENT
I have lost Registered Link Document bearing No. 2638/2000 of Plot No. 217 measuring 265 Sq yards in Sy.No. 89 situated at Saipur, Tandur Municipality, Vikarabad Dist. If anyone found the said lost document please contact me Om Prakash Totla S/o Balkishan Totla, Tandur, Vikarabad Dist, Cell No.
9449934105

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

కడ్తాల్, డిసెంబర్ 28 : మండల పరిధిలోని గాన్గు మార్లతండా గ్రామ పంచాయతీలోని గల కాన్గుబావి తండాకు చెందిన నేనావత్ ధోళీ గురువారం తెల్లవారు జామున మృతి చెందింది. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శారద, వార్డు సభ్యుడు లక్ష్మణ్, నాయకులు భీక్యానాయక్, టీకులాల్, రాజు, పాండు, లక్ష్మణ్, బాలు, శ్రీను, నర్సింగ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

వసతుల కల్పనకు నిరంతర కృషి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

ప్రభుత్వ పాఠశాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, డిసెంబర్ 28: ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ బండారి శైలజ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్టు వెంకట రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, ఉప సర్పంచ్ యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింహులు, డైరెక్టర్లు వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

షాబాద్: ఆపదలో ప్రతి కుటుంబాన్ని సీఎం సహాయ నిధి పథకం ద్వారా ఆదుకుంటామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని చందనవెల్లి గ్రామానికి చెందిన దప్పెట బీరయ్య, ఎండీ ముంతాజ్‌బేగంకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చొప్పున రెండు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూద యాదయ్య, నాయకులు వెంకటేశ్, మల్లేశ్, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణు తదితరులున్నారు.

చదువుతోనే సమాజంలో సర్వతోముఖాభివృద్ధి

బహుమతులు పొందిన విద్యార్థులతో ఎస్ఐ బలరాం , ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు, డిసెంబర్ 28 : చదువుతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఎస్ఐ బలరాం అన్నారు. జ్ఞాన వాహినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి ప్రభుత్వ పాఠశాల్లో 6,7,8,9,10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన చూచిరాత పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతుల ప్రదానోత్సవాన్ని గురువారం జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. 6వ తరగతి విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ నాగిళ్లకు చెందిన ఇందూకు, 7వ తరగతి విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ మాడ్గులకు చెందిన పి. అపూర్వ, 8వ తరగతి విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ (బాలికల) ఆమనగల్లుకు చెందిన ఎస్. హిమబిందు, 9వ తరగతి విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ తలకొండపల్లికి చెందిన జె. వైష్ణవి, 10వ తరగతి విభాగంలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ చెందిన ఇర్విన్‌కు చెందిన ఎస్. తేజశ్రీ ప్రతిభ చూపారు. బహుమతులను అందజేశారు. ఉనత్న స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఆమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు, ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి రవీంద్రనాథ్, సభ్యులు రంగారావు, సత్యం, నర్సింహ, యాదగిరి, రామలక్ష్మయ్య, నర్సింహ, సత్యనారాయణ, రామకృష్ణ, జగదీశ్వర్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 28 : యోగా మానసిక ప్రశాంతతను ఇస్తుందని, ప్రస్తుత బిజీలైఫ్‌లో ఎంతో అవసరమని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కళాశాలలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యోగా వెల్నెస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మన దేశంలో పుట్టిన యోగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనివార్యమైందన్నారు. యోగాను దిన చర్యలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో అనారోగ్యాలను దూరం చేస్తుందన్నారు. పరీక్షల్లో ఏకాగ్రత వల్ల చదివిన చదువు మంచి ఫలితాలను తెచ్చిపెడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సంతోషిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డా. సాయికృష్ణ నిఖిల్, అశ్విన్‌కుమార్, డా. శ్రీనివాసులు, శ్రీరాములు, శ్రీధర్ రెడ్డి, శ్రీనాథ్, రజిత, సోమిరెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు.

విద్యార్థుల యోగాసనాలను తిలకిస్తున్న డా.ప్రశాంత్ తదితరులు

రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడానికి కృషి

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 28 : రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడపికి కృషి చేస్తున్నట్లు చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ తెలిపారు. గురువారం శంషాబాద్ మండలంలోని చిన్నగోల్కొండ గ్రామంలోని సహకార సంఘంలో పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. రూ.60 లక్షల దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి పాలకవర్గం తీర్మానం చేసినట్లు తెలిపారు. రూ.1.35వేల చిన్నకారు రైతులకు రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కొత్తగా 28 మంది సభ్యులను చేర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరక్టర్లు దేవేందర్‌రెడ్డి, మోహన్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, విజయలక్ష్మి, సురేశ్‌ల తోపాటు ఈసీవో యాదయ్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

మొయినాబాద్, డిసెంబర్ 28 : ప్రజాస్వామ్య విజయానికి ఓటు హక్కు చాలా కీలకమని సబ్ ఇన్‌స్పెక్టర్ రాంచంద్రన్ అన్నారు. మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే విధంగా యువత ఎదగాలన్నారు. అవినీతిరహిత ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ వైస్ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు బ్లెస్సీ, వాణి, సక్కుబాయి, మల్లారెడ్డి, రవీందర్, సరిత పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to all the General public that my client Dr. HIMA BINDU TUMU, W/o. Venkat Rao had entered into an Agreement of Sale to purchase the Schedule Property mentioned below from MANMARRY NARSIMHULU, S/o. Late Venkataiah, Aged about 50 years, Occ: Agriculture, R/o. H.No. 3-48, Patelguda Village, Shabad Mandal, Ranga Reddy District and also paid advance sale consideration to him.

If any person or persons having any claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid documentary evidence within seven days from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed in her favour and any objections received thereafter shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Piece and Parcel of open land admeasuring Ac. 0.20 Gts. in Sy.No. 211/A5/1/1, situated Shabad Village & Mandal, Ranga Reddy District bounded on: NORTH: Land of M.Narsimulu, SOUTH: Land in Sy.No. 81, EAST: Land of Maheshwaram Ramulu, WEST: Land of Dr. Hima Bindu Tumu. Hence, this public notice.

Sd/- **K.PRADEEP REDDY**
Advocate
#2-2-1118/3/C, 2nd Floor,
Above Bank of Baroda, Shivam Road,
Tilaknagar, Hyderabad,
Phone: 9948798666.